[Telugu]

అక్టోబర్ 2018

ప్రియమైన కిండర్‌గార్టెన్ నుండి గ్రేడ్ 3 తల్లిదండ్రులు/సంరక్షకులకు,

పీల్ డిస్ట్రిక్ట్ స్కూల్ బోర్డ్‌లో, విద్యార్థులు అందరూ వ్యక్తిగతమైన శ్రేష్ఠతను సాధించడానికి, మేము చాలా ఉత్తమమైన శిక్షణ పర్యావరణాన్ని అందజేయడానికి నిబద్ధతతో ఉన్నాము. దీనిని చేయడానికి, మేము విద్యార్థులు మరియు వారి కుటుంబాల అవసరాలను తప్పక అర్థం చేసుకోవాలి. ఈ పనిలో మాకు సహాయపడటానికి, వచ్చే నెలలో మేము మా మొదటి *స్టూడెంట్* సెన్సెస్ ప్రారంభిస్తున్నామని ప్రకటించడానికి సంతోషిస్తున్నాము.

నవంబర్‌లో, కిండర్‌గార్టెన్ నుండి గ్రేడ్ 3 వరకు విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు/సంరక్షకులు, వారి పిల్ల(ల) తరఫున నింపడానికి *స్టూడెంట్* సెన్సెస్ అందుకుంటారు. చాలా కుటుంబాలు ప్రశ్నావళిని వారి పిల్ల యొక్క ప్రోగ్రెస్ రిపోర్ట్ ఉన్న అదే కవరులో అందుకుంటారు. నవంబర్ మధ్య కల్లా మీరు ఒక నకలుని అందుకోకపోతే, దయచేసి మీ బిడ్డ యొక్క తరగతి ఉపాధ్యాయునితో మాట్లాడండి.

ప్రశ్నావళి పూర్తి చేయడానికి సుమారు 30 నిమిషాలు పడుతుంది. కిండర్‌గార్టెన్ నుండి గ్రేడ్ 3 వరకు మీకు చాలా మంది పిల్లలు ఉంటే, ప్రతి బిడ్డకు ఒక ప్రత్యేకమైన ప్రశ్నావళిని నింపమని మిమ్మల్ని అడుగుతారు. మీ బిడ్డ యొక్క స్కూలు లేదా పీల్ బోర్డ్ యొక్క వెబ్‌సైట్: [www.peelschools.org/studentcensus](http://www.peelschools.org/studentcensus) నుండి కూడా సెన్సెస్ అనువాద పాఠాంతరాలు అందుబాటులో ఉంటాయి.

సెన్సెస్ ద్వారా కనుగొన్న విషయాలు బోర్డ్ మరియు మా పాఠశాలలకు వీటిలో సహాయపడతాయి:

- విద్యార్థులని మరియు పాఠశాల సమాజాలను మెరుగుగా అర్థం చేసుకోవడానికి
- విద్యార్థి విజయానికి, అవరోధాల గుర్తించి మరియు తొలగించడానికి చేర్చుకోవడం మరియు క్షేమానికి
- ప్రభావితమైన కార్యక్రమాలు స్థాపించడానికి మరియు వనరులు ఎక్కడ అధికంగా అవసరమో తిరిగి కేటాయించడానికి

*స్టూడెంట్* సెన్సెస్ గోప్యమైనది, కానీ ఇది అనామకం కాదు. సేకరించబడిన జవాబులు అన్నీ ఒక భద్రమైన, గోప్యమైన డేటాబేస్‌లో నిల్వచేయబడతాయి మరియు అధీకృత పరిశోధన సిబ్బంది ద్వారా మాత్రమే ప్రాప్యత చేయబడి పీల్ విద్యార్థుల ధోరణులు గుర్తించబడి మరియు సంగ్రహించ బడతాయి. వ్యక్తిగత తల్లి లేదా తండ్రి ప్రశ్నావళులు విశ్లేషించబడవు. విద్యార్థుల నుండి సేకరించే సమాచారంలో ఏకాంతత మరియు గోప్యనీయత యొక్క అత్యధిక స్థాయికి పీల్ బోర్డ్ నిబద్ధతతో ఉన్నది మరియు మునిసిపల్ ఫ్రీడం ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ ప్రొటెక్షన్ ఆఫ్ ప్రైవసీ యాక్ట్ (MFIPPA)లో తెలుపబడిన ఏకాంతత అవసరాలను అనుసరిస్తుంది. *స్టూడెట్* సెన్సెస్ నుండి సేకరించబడిన సమాచారం ఎడ్యుకేషన్ చట్టం (R.S.O. 1990, c. E. 2, సవరించినది) క్రింద విద్యాసంబంధ మరియు పరిశోధన ఉద్దేశ్యాలకు మాత్రమే.

స్టూడెట్ సెన్సెస లో పాల్గొనడం స్వచ్ఛందం. అయితే, పూర్తి చేసే రేటు ఎక్కువగా ఉంటే, పాఠశాల అభివృద్ధి మరియు కార్యక్రమ ప్రణాళిక కొరకు ఎక్కువ మరియు మరింత విశ్వసనీయమైన సమాచారం ఉంటుంది.

మీకు ఏవైనా ప్రశ్నలు ఉంటే, ఈ లేఖ వెనుక ఉన్న వాస్తవ పత్రాన్ని దయచేసి సమీక్షించండి. మీరు www.peelschools.org/studentcensus ని కూడా సందర్శించవచ్చు లేదా పీల్ బోర్డ్స్ రీసర్చ్ అండ్ అకౌంటబిలిటీ డిపార్ట్మెంటుని 905-890-1010 వద్ద ఎక్స్టెన్షన్ 3523 లేదా studentcensus@peelsb.com వద్ద సంప్రదించవచ్చు.

ఎప్పటిలాగే, మేము విజయం, నమ్మకం మరియు ఆశని ప్రతి విద్యార్థిలో ప్రేరేపిస్తాము, కావున మీ నిరంతర మద్దతుకి మేము ధన్యవాదాలు తెలుపుతున్నాము.



పీటర్ జోషువా

డైరెక్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్

## తరచుగా అడిగే ప్రశ్నలు

**పీల్ డిస్ట్రిక్ట్ స్కూల్ బోర్డ్ యొక్క *స్టూడెంట్ సెన్సెస్* ఉద్దేశ్యం ఏమిటి?**

సెన్సస్ కనుగొన్న విషయాలు బోర్డ్ మరియు మా పాఠశాలలకు వీటిలో సహాయపడతాయి:

- విద్యార్థులని మరియు పాఠశాల సమాజాలను మెరుగుగా అర్థం చేసుకోవడానికి
- విద్యార్థి విజయానికి, అవరోధాల గుర్తించి మరియు తొలగించడానికి చేర్చుకోవడం మరియు క్షేమానికి
- ప్రభావితమైన కార్యక్రమాలు స్థాపించడానికి మరియు వనరులు ఎక్కడ అధికంగా అవసరమో తిరిగి కేటాయించడానికి

***స్టూడెంట్ సెన్సెస్* లో ఎటువంటి రకమైన ప్రశ్నలు చేర్చబడి ఉన్నాయి?**

***స్టూడెంట్ సెన్సెస్*లో విద్యార్థి గుర్తింపు, కుటుంబ లక్షణాలు, పాఠశాల అనుభవాలు మరియు విద్యార్థి క్షేమం గురించి సుమారు 30 బహుళైచ్ఛిక ప్రశ్నలు ఉంటాయి.**

**సెన్సెస్‌లో ఉన్న ప్రతీ ప్రశ్నకి జవాబు ఇవ్వాలా?**

*స్టూడెట్ సెన్సెస్* స్వచ్ఛందమైనది. మీరు జవాబులు అందజేయకూడదని అనుకుంటే మీరు ప్రశ్నలను వదిలేయవచ్చు లేదా అస్సలు పాల్గొనకూడదని కూడా ఎంపిక చేసుకోవచ్చు అయితే, పూర్తి చేసే రేటు ఎక్కువగా ఉంటే, పాఠశాల అభివృద్ధి మరియు కార్యక్రమ ప్రణాళిక కొరకు ఎక్కువ మరియు మరింత విశ్వసనీయమైన సమాచారం ఉంటుంది.

**కిండర్‌గార్టెన్ నుండి గ్రేడ్ 3 వరకు నాకు చాలా మంది పిల్లలు ఉన్నారు. ప్రతి విద్యార్థికి నేను ఒక ప్రతేక్యమైన సెన్సెస్ పూర్తి చేయాలా?**

అవును, ప్రతి విద్యార్థికి మీరు ఒక ప్రతేక్యమైన సెన్సెస్ పూర్తి చేయాలి? ప్రతీ ప్రశ్నకి ఒక ప్రత్యేకమైన, ప్రతి విద్యార్థి ఐడికి నిర్దిష్ట కోడ్ ఉంటుంది.

**నేను ప్రశ్నావళిని పూర్తి చేసిన తరువాత నా బిడ్డ దానిని సమర్పించాలా?**

*స్టూడెంట్ సెన్సెస్* యొక్క ఉద్దేశ్యం అందరి స్వరం సంగ్రహించడం. వారి ఆలోచనలు మరియు అనుభవాలను సంగ్రహించడానికి సెన్సెస్‌ని మీ బిడ్డతో కలిసి పూర్తి చేయాలని మీరు ప్రోత్సహించబడుతున్నారు.

**నా జవాబులు గోప్యంగా ఎలా ఉంచబడతాయి?**

మీ సెన్సెస్ ప్రశ్నావళిలో మీ బిడ్డ పేరుతో ఒక ఇన్సర్ట్ ఉంటుంది—ఈ పేజీలో మాత్రమే మీ బిడ్డ యొక్క పేరు లేదా ఏదైనా ఇతర గుర్తించే సమాచారం ఉంటుంది. పూర్తి చేసిన సెన్సెస్‌ని ఒక కవరులో ఉంచి మరియు దానిని సీల్ చేయడానికి ముందు ఈ ఇన్సర్ట్‌ని తొలగించమని సెన్సెస్ తో అందజేయబడిన సూచనలు మిమ్మల్ని అడుగుతాయి. ఈ సీల్ చేయబడిన కవర్లు ప్రతి స్కూల్ ద్వారా ఒక భద్రమైన, బాహ్య కంపెనీ ద్వారా షిప్ చేయబడుతాయి, ఇది పీల్ బోర్డ్ జవాబులను స్కాన్ చేసి మరియు ప్రాసెస్ చేయడానికి ఒప్పందం చేసుకోబడినది. ఈ గోప్యనీయమైన డేటాబేస్ రీసర్చ్ డిపార్ట్మెంట్ ద్వారా విశ్లేషణ మరియు పరిశోధన ఉద్దేశ్యాలకు మాత్రమే ప్రాప్తి చేయబడుతుంది. ఈ స్టెప్స్ మునిసిపల్ ఫ్రీడం ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ ప్రొటెక్షన్ ఆఫ్ ప్రైవసీ చట్టాన్ని (MFIPPA) ప్రకారం అమలు చేయబడుతున్నాయి.

**ఒక గోప్యనీయమైన సెన్సెస్ మరియు అనామక సెన్సెస్ మధ్య బేధము ఏమిటి?**

స్టూడెంట్ సెన్సెస్ గోప్యనీయమైనద, కానీ ఇది అనామకం కాదు. సెెన్సెస్ ప్రశ్నావళులు ప్రతి విద్యార్థి యొక్క ఐడి సంఖ్యతో ఒక ప్రత్యేకమైన జోడింపుతో లేబుల్ చేయబడతాయి. ఈ ప్రత్యేకమైన కోడ్ బోర్డ్ యొక్క రీసర్చ్ డిపార్ట్మెంట్ జవాబులను విశ్లేషించడానికి వీలు కల్పిస్తుంది కాగా గతంలో సేకరించబడిన ఇతర డేటాని (ఉదా. చిరునామా, ఇంట్లో మాట్లాడే భాషలు, గ్రేడ్లు మొదలగునవి) కూడా ఉపయోగించడం ఫలితంగా పీల్ విద్యార్థుల యొక్క అవగాహనను మరింత క్షుణ్ణంగా ఇస్తుంది. తల్లిదండ్రులు/సంరక్షకుల ద్వారా అందజేయబడే సమాచారం గోప్యనీయంగా ఉండిపోవాలని నిశ్చయపరచడానికి వ్యక్తిగత సమాచారం—విద్యార్థి పేరు లేదా ఐడి సంఖ్య—ప్రశ్నావళి పైన కనిపించవు.

**సెన్సెస్ డేటా ఎలా ఉపయోగించబడుతుంది?**

జవాబులు ప్రాసెస్ చేయబడి, విశ్లేషించబడిన తరువాత, పీల్ బోర్డ్ యొక్క రీసర్చ్ డిపార్ట్మెంట్ బోర్డ్ మరియు పాఠశాల కార్యక్రమాలు మరియు సూచన కొరకు నిర్ణయం చేయడానికి సహాయం తెలపడానికి నివేదికల శ్రేణిని సమర్పిస్తుంది. సంగ్రహపరచబడిన డేటా సామాజిక భాగస్వాములు మరియు ప్రభుత్వ ఏజెన్సీలతో వారి సమాజాలలో అవసరాలను ఉత్తమంగా చేరుకోవడానికి వారి సేవలు మెరుగుపరుచుకోవడనికి సహాయంగా కూడా పంచుకోబడవచ్చు. డేటా నివేదికలు లేదా విశ్లేషణ ఎన్నడూ ఒక విద్యార్థి పై ఉండదు. చట్టపరంగా, పీల్ బోర్డ్ వ్యక్తిగతీకరించబడిన సమాచారాన్ని ఎవరైనా విద్యార్థి/తల్లిదండ్రిని వెళ్ళడి చేయలేదు.